ప్రజాశక్తి
గురువారం 25 జనవరి 2024
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే...

ప్రభుత్వ రంగంలోనే స్టీల్‌ప్లాంట్

- సొంత గనులూ కేటాయిస్తాం
- రాష్ట్రానికి ప్రత్యేక హోదాపైనే రాహుల్ మొదటి సంతకం
- ఎపిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల



స్టీల్‌ప్లాంట్ దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న షర్మిల

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేందుకు కృషిచేస్తామని, సొంత గనులూ కేటాయిస్తామని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల హామీ ఇచ్చారు. విశాఖలోని ఒక హోటల్‌లో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలోనూ, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షల శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశాన్ని చేర్చుతామని తెలిపారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా కృషిచేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా లేకపోవడం వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపైనే మొదటి సంతకం చేస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని టిడిపి, వైసిపి బిజెపితో కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. బిజెపితో చంద్రబాబుది కనిపించే పొత్తు అయితే వైసిపి కనిపించని పొత్తు కొనసాగిస్తోందని విమర్శించారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తీవ్రంగా ద్రోహం చేసిన బిజెపిని, దానితో కుమ్మక్కు అయిన పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు లేకపోయినా ఈ రెండు పార్టీల మద్దతుతో రాష్ట్రాన్ని బిజెపి శాసిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అదానీ, అంబానీ లాంటి ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తోందన్నారు. జింక్ పరిశ్రమను ప్రయివేటుకు అప్పగించడం వల్ల ప్రస్తుతం రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. గంగవరం పోర్టును అదానీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించిందని విమర్శించారు. ఆయా కార్యక్రమాల్లో షర్మిలతో పాటు కేంద్ర మాజీ మంత్రి జెడి.శీలం, పిసిసి మాజీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన వార్తలు మెయిన్ పేజీల్లో..

అభివృద్ధి పనులకు స్థాయీ సంఘం ఆమోదం

మేయర్ హరి వెంకటకుమారి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు జివిఎంసి స్థాయీ సంఘం ఆమోదం తెలిపిందని సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి తెలిపారు. బుధవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలో స్థాయీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ, స్థాయి సంఘంలో 33 అజెండాలతోపాటు 20 టేబుల్ అజెండాలు కలిపి మొత్తం 53 అంశాలు పొందుపరచగా అన్నింటినీ సభ్యులు ఆమోదించారని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు క్రమబద్ధీకరణ, పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి పలు ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలు తొలగింపునకు రూ.9.96 లక్షలు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు వార్డులలో తాత్కాలిక పద్ధతిపై అదనపు పారిశుద్ధ్య కార్మికుల ఏర్పాటుకు రూ36.52 లక్షలు, స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా 51, 41 వార్డులలో 24 కమ్యూనిటీ మరుగుదొడ్ల ఆధునీకరణకు సుమారు రూ. 33.83 లక్షలు, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌కు వ్యర్థాల తరలింపునకు రూ.9.09 లక్షలు, పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ ఇచ్చేందుకు రూ.65.98 లక్షలు, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రూ.11.35 కోట్లతో పలు అభివద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం ఆమోదం తెలిపిందన్నారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు కార్యదర్శి నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రావు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్లు శాంతిరాజు, మత్స్యరాజు, సంతోషి కుమారి, రమణమూర్తి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



స్థాయీ సంఘ సమావేశంలో పాల్గొన్న మేయర్, సభ్యులు

రాజ్యసభ ఎన్నికల భయంతోనే రాజీనామాకు ఆమోదం

వార్త మెయిన్ 3లో..

సైబర్ నేరగాళ్లు, రుణ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వార్త 8లో..

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి : సిఐటియు

వార్త 8లో..

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ధరను సవరించాలి

వార్త 8లో..

పోలీసులకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ

విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ సేవలందించిన పోలీసులకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డులను బుధవారం బీచ్ రోడ్డులోని ఏయు కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ ఉపకలపతి పివిజిడి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, పోలీసులు అంకితభావంతో పనిచేస్తున్నందునే ఈ రోజున ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పనిచేస్తున్న వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సైబర్ నేరాలు జోరుగా ఉన్నందున పోలీసులు, ప్రజలు సాంకేతికత విషయంలో మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ దేశంలోనే రెండో అత్యుత్తమ యూనివర్శిటీగా గుర్తింపు పొందడంలో మూడో పట్టణ పోలీసు స్టేషన, పోలీసు కమిషనరేట్ పాత్ర ఎంతో ఉందన్నారు.

విశిష్ట అతిథి తూర్పు నావికాదళ వైస్ అడ్మిరల్ జి శ్రీనివాసన్ మాట్లాడుతూ, విశాఖ నగర పరిధిలో పోలీసులు అందిస్తున్న సేవలను కొనియాడారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్, అడిషనల్ డిజిపి ఎ.రవిశంకర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో విశేష సేవలందిస్తున్న పోలీసులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 600 మంది మహిళలు సేవలు అందిస్తున్నారని, వీరందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ విభాగంలో ఏటా సుమారు 350 మరణాలు సంభవిస్తున్నాయని, వాటిని తగ్గించేందుకు మరింత కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు అధికంగా ఉన్నాయని వీటిని అధిగమించేందుకు పోలీస్ శాఖలో నూతన సాంకేతికతను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం 12 విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన 24 మంది పోలీసులకు ముఖ్య అతిథులు ద్వారా అవార్డులను అందజేశారు.

ప్రభుత్వ శాఖలు బకాయి సెస్ చెల్లించాలి

జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్

ప్రజాశక్తి-విశాఖపట్నం : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు కార్మిక శాఖకు చెల్లించాల్సిన బకాయి సెస్‌లను ఈ నెలాఖరులోగా చెల్లించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం, వర్కర్స్ చట్టంపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబరులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రహదారులు, భవనాల శాఖ, జివిఎంసి, ఏపి ట్రాన్స్ కో, ఎపిఇపిడిసిఎల్, గంగవరం పోర్ట్, ఇతర ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన బకాయి సెస్‌లను జనవరి 30లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖాధికారులను ఆదేశించారు. సచివాలయం పోర్టల్ ద్వారా ప్రభుత్వ భవన నిర్మాణాలను రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉందని కార్మిక శాఖ ఉప కమిషనర్ జాయింట్ కలెక్టర్‌కు వివరించగా, ఇకపై రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎం.సునీత, సహాయ కమిషనర్ ఎస్.మోహనలక్ష్మి, డిపిఒ ఎంవిఎ.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సిహెచ్.గణపతి, సహాయ కార్మిక అధికారులు పిటివి లవకుమార్, ఎన్.విజయశ్రీ, ఆర్ అండ్ బి డిఇఇ కెఎస్.ఫణీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ల అప్రమత్తతతో ప్రమాదాల నివారణ

డిటిసి రాజారత్నం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : డ్రైవర్ల అప్రమత్తతతో ప్రమాదాలను నివారించవచ్చని డిటిసి రాజారత్నం చెప్పారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం పోర్టు అడ్మిన్ పార్కు వద్ద గల విశాఖపట్నం లారీ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్‌లో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజారత్నం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రహదారి ప్రమాదాలలో ద్విచక్రవాహనాలు మొదటి స్థానంలోనూ, లారీలు రెండో స్థానంలోనూ, ఆటోలు మూడో స్థానంలోనూ ఉన్నాయని తెలిపారు. లారీ డ్రైవర్లు మద్యం తాగి నడపడం, అధిక వేగం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు క్రమశిక్షణ, వారి ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు వాహన యజమానులు చర్యలు తీసు కోవాలని సూచించారు. డ్రైవర్లకు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు, బిపి, మధుమేహం తదితర వైద్య పరీక్షలు జరిపేటట్లు యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలను పూర్తి కండిషన్‌లో ఉంచడమే కాకుండా రిఫ్లెక్టివ్ టేప్, సిగ్నల్ లైట్లు సరిగా ఉండేలా చూడాలని కోరారు. గుడ్ సమారిటన్ గైడ్ లైన్స్ పాటించమని తెలిపారు. పరిమితి సమయానికి మించి వాహనాలు నడపడం వల్ల నిద్ర లోపం, తీవ్ర అలసటకులోనై ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. రెండో డ్రైవర్‌ను నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఒ ఆర్‌సిహెచ్. శ్రీనివాస్, ఎసిపి రాజీవ్‌కుమార్, సిఐలు షణ్ముఖరావు, ఎస్ఐ అప్పారావు, మోటారు వాహనాల తనిఖీదారులు ఎం.బుచ్చిరాజు, గణేష్‌రెడ్డి, విశాఖపట్నం లారీ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బాపిరాజు, కార్యదర్శి పి.వెంకటరాజు, కోశాధికారి కె.కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిటిసి రాజారత్నం

'పశ్చిమలో ఎమ్మెల్యే గణబాబుకు టికెట్ ఇవ్వొద్దు'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వచ్చే ఎన్నికల్లో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకు మరోసారి టిడిపి టికెట్ ఇవ్వొద్దని నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబును కోరారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వివిఎన్ఎన్.మూర్తియాదవ్, విశాఖ పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పొంద్రంగి జయరాజు మాట్లాడుతూ, పశ్చిమ నియోజకవర్గంలో గణబాబు పార్టీ పరంగా ప్రజల సమస్యలపై పనిచేయడం లేదన్నారు. ఎల్‌జి పాలిమర్స్ ఘటన సమయంలో వచ్చిన చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు గణబాబు రాలేదని, వైసిపి నేత కెకె.రాజు రౌడీలతో చంద్రబాబుపై దాడిచేయిస్తే ఆ ఘటనను కనీసం ఖండించలేదని తెలిపారు. విశాఖ నగరంలో వైసిపి భూ కబ్జాల మీద గణబాబు నోరు విప్పడం లేదని మండిపడ్డారు. విశాఖలో టిడిపికి చెందిన పలువురు నేతల ఆస్తులను వైసిపి ధ్వంసం చేసినా గణబాబు నోరెత్తలేదన్నారు. ఆయన మాత్రం గోపాలపట్నంలో బడా ఫోరమ్ కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. పార్టీ కార్యకర్తలను పట్టించుకోలేదన్నారు. దామాషా ప్రకారం ఎమ్మెల్యే టికెట్ కాపులకు గానీ, యాదవులకు గానీ ఇవ్వాలని కోరారు. మీడియా సమావేశంలో టిడిపి పశ్చిమ నాయకులు పెంటకోట త్రినాధ్, చిన్నయాదవ్, సూర్యప్రకాష్, అప్పలరాజు పాల్గొన్నారు.

ఎంవిపిలో ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ శాఖ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎస్ఎఫ్‌బి వినూత్న బ్యాంకింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎయు ఎస్ఎఫ్‌బి) తన రెండో శాఖను నగరంలోని ఎంవిపి కాలనీలో బుధవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ టిబ్రేవాల్ మాట్లాడుతూ, షిప్పింగ్, ఉక్కు వంటి రంగాలతో పాటు తూర్పు నౌకాదళం యొక్క ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న విశాఖలో సమ్మిళిత వృద్ధి కోసం అన్ని విభాగాల వినియోగదారులకు సేవలందించాలనే ఎయు ఎస్ఎఫ్‌బి శాఖలను ప్రారంభించినట్లు తెలిపారు. కస్టమర్లకు నెలవారీ వడ్డీ చెల్లింపులను ప్రవేశపెట్టిన మొదటి బ్యాంకు ఎయు ఎస్ఎఫ్‌బి కావడం విశేషం అన్నారు.

కార్మిక సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆర్‌టిసిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రీజినల్ మేనేజర్ తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జోనల్ కార్యదర్శి ఎంవిఆర్.మూర్తి ఆరోపించారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎన్ఎంయు ఆధ్వర్యాన చేపట్టిన నిరవధిక రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 7వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, సీనియారిటీ ప్రకారం వ్యక్తిగత కౌన్సెలింగ్ ద్వారా చార్జులు వేయడానికి నిరాకరించడం అన్యాయం అన్నారు. వెహికల్ కండిషన్ బాగా లేక ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్నా, సరైన టూల్స్ స్పేర్స్ ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎఎస్ ఇంక్రిమెంట్లు కలపడంలో పూర్తి వైఫల్యం చెందారని విమర్శించారు. అన్ని టెర్మినల్ వద్ద రెస్ట్ రూములు, టాయిలెట్ సౌకర్యం కల్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి.రామారావు, బి.నీలకంఠం, కెసి హెచ్.బాబు, ఎకె.శివాజీ, సూర్యం, గండి రామకృష్ణ పాల్గొన్నారు.

'శ్రీ కనకమహాలక్ష్మి' హుండీ లెక్కింపు


హుండీ ఆదాయం లెక్కింపును పర్యవేక్షిస్తున్న శిరీష

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పాత నగరంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీకి డిసెంబర్ 30 నుంచి ఈ నెల 24వ తేదీ వరకు వచ్చిన ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. నగదు రూ.54,06,435, అన్నదానం హుండీకి రూ.1,00,253, రెండు కలిపి మొత్తం రూ.55,06,688 ఆదాయం నగదు రూపంలో వచ్చింది. ఇది కాకుండా బంగారం 076 మిల్లీగ్రాములు, వెండి 1 కిలో 410 మిల్లీగ్రాములు వచ్చాయి. ఇవి కాకుండా ఫారిన్ కరెన్సీ కూడా వచ్చిందని దేవస్థానం కార్య నిర్వహణాధికారి కె.శిరీష మీడియాకు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, టి.రాజగోపాల్‌రెడ్డి, శ్రీ హరిసేవ సంఘ సభ్యులు మహేష్ జి.భాస్కరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్.షర్మిలతో బివి.రామ్ భేటీ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎపి పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిలను తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ హోటల్ దసపల్లాలో బుధవారం కలిసి భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అరాచక పాలన కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, చూపిస్తానని వైసిపి ముఖ్య నాయకుడు వై.వి.సుబ్బారెడ్డి షర్మిలకు ఛాలెంజ్ చేశారని, చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న ముఖ్యమంత్రి బహిరంగ సభకు ముందుగానే అభివృద్ధిపై ముఖాముఖి చర్చకు తాను సిద్ధమన్నారు. రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైన విషయం సాక్షాత్తూ పార్లమెంటులోనే ప్రస్తావనకు వచ్చిందని, అయినప్పటికీ ఇంతవరకూ ముఖ్యమంత్రి జగన్‌లో చలనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంటా రాజీనామా ఆమోదంపై న్యాయపోరాటం : బండారు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదంపై న్యాయపోరాటం చేస్తామని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఎందుకు ఆమోదించారని ప్రశ్నించారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలోనే ఆమోదించారని ఆరోపించారు. మంత్రి రోజా అవినీతికి పాల్పడ్డారని వైసిపికి చెందిన నాయకులు సాక్ష్యాలతో సహా బయటపెడితే ఎందుకు భర్తరఫ్ చేయలేదని ప్రశ్నించారు. అవినీతి మంత్రులకు జగన్ కొమ్ముకాస్తున్నారన్నారు. రోజా అవినీతిపై విచారణ జరిపి మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మూడు రాజ్యసభ స్థానాలలో ఒక రాజ్యసభ స్థానం జగన్ ఓడిపోవడం ఖాయం అన్నారు.

IN THE HON'BLE COURT OF THE CHIEF METROPOLITAN MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.56/2022

Between:
Kantumunchu Srinivasa Rao ...Complainant
And:
Sri Adari Sundara Rao ...Accused

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

To,
Accused:
Sri Adari Sundara Rao,
S/o. Adari Joseph, Christian,
R/at D.No.13-2-3F,
Anthoninagar, Maharanipeta,
Visakhapatnam-530002.

Whereas, the above-named complainant has filed the above matter against you for the offences punishable under Section 138 of N.I. Act. You have failed to appear in the above matter in person or by engaging an Advocate and the matter is posted for your appearance on **20-02-2024.** This proclamation is made as direct by the Hon'ble Court. Therefore you are hereby required to appear before the Hon'ble Court on **20-02-2024 at 10:30 A.M.,** failing which you will be treated as an absconder and the matter will be proceeded further in your absence.

(By Order of the Hon'ble Court)
J. SURESH CHANDRA REDDY
R.V.A.N.A. KISHORE
Advocates, East Point Colony,
Visakhapatnam-17.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 931/2023 & I.A. 932/2023 in O.S.404/2023

Between:
Smt. Shaik Bhanu Sultana ...Petitioner/Plaintiff
And:
Gurivindapalli Paramjyothi & 4 others ...Respondents/Defendants

NOTICE

To,
R-2/D-2: Gurivindapalli Ester,
S/o. Late G.Sundara Rao,
Christian, aged about 45 years,
R/at D.No.58-17-55,
Ambedkar Nagar, Sanjeevayya Colony, NAD Post, Visakhapatnam.
R-5/D-5: Harsha,
S/o. Grace Krupavathi,
father's name not known to the plaintiff, Christian,
aged about 25 years, Rest-do-

Please take notice that the above-named plaintiff filed the above suit along with the above petitions against you (Respondents/Defendants) before this Hon'ble Court and the matter is coming for your appearance the matter stands posted to **15-02-2024,** on that day you are personally or through Advocate attend before this Hon'ble Court at **10:30 A.M.,** failing which the matter will be decided as per law in your absence.

SHAIK ANARKALI,
Advocate
Visakhapatnam,
Cell: 9010810570.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గజపతినగరం
OS 61/2023

Between:
బడిబట్ల విద్యాసాగర్ .....వాది
And:
సిరిపురపు పెంటయ్య వగైరాలు ......ప్రతివాదులు
To:
D1. సిరిపురపు పెంటయ్య S/o లేటు రామయ్య, R/o Door No. 36-82-26/4, ఈశావారివీధి, రెడ్డి కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
D2. సిరిపురపు నారాయణ S/o పెంటయ్య, R/o. do-
D3. కలుకురాది రామనేయులు S/o లేటు గంగయ్య, R/o Door No. 15-105/2, MDO ఆఫీసు వెనుక, ప్రకాశ్‌నగర్, పెందుర్తి, పెందుర్తి మండలం, విశాఖపట్నం జిల్లా.
D4. వాగిరాజు అనురాధ, W/o లేటు నాగవర్మ R/o Plat No. 565, R.H.కోలనీ, రామాలయం దగ్గర, పోతనమల్లయ్యపాలెం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు గల కోర్టునందు వాది దావా నమోదు చేయగా శ్రీ కోర్టువారు వాదిని ఆర్డరు జారీ చేసిన ప్రకారం ఎన్నిసార్లు పంపించినను మీరు తిరస్కరించుటవలన శ్రీ కోర్టువారు ఈ నోటీసు ద్వారా పంపించడం జరిగింది. ఈ దావా తేది 1-2-2024 వాయిదా కలదు అని ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం వ్రాసియున్నారు. కావున మీరు వాయిదా రోజు అనగా **తేది 1-2-2024 ఉదయం గం॥ 10-30ని॥లకు** మీరుగాని, మీ న్యాయవాది గారి ద్వారాగాని పై కోర్టునకు హాజరై మీ వాదనను తెలియజేయవలెను. లేని యెడల శ్రీ కోర్టువారు మీకు పరోక్షంగా తీర్మానించుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కె.రవిబాబు,
అడ్వకేట్, విజయనగరం

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గజపతినగరం
IA : 165/2023 OS : 61/2023

Between:
బడిబట్ల విద్యాసాగర్ .....వాది
And:
సిరిపురపు పెంటయ్య వగైరాలు ......ప్రతివాదులు
To:
R1. సిరిపురపు పెంటయ్య S/o లేటు రామయ్య, R/o Door No. 36-82-26/4, ఈశావారివీధి, రెడ్డి కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా.
R2. సిరిపురపు నారాయణ S/o పెంటయ్య, R/o. do-
R3. కలుకురాది రామనేయులు S/o లేటు గంగయ్య, R/o Door No. 15-105/2, MDO ఆఫీసు వెనుక, ప్రకాశ్‌నగర్, పెందుర్తి, పెందుర్తి మండలం, విశాఖపట్నం జిల్లా.
R4. వాగిరాజు అనురాధ, W/o లేటు నాగవర్మ R/o Plat No. 565, R.H.కోలనీ, రామాలయం దగ్గర, పోతనమల్లయ్యపాలెం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు గల కోర్టునందు వాది దావా నమోదు చేయగా శ్రీ కోర్టువారు వాదిని ఆర్డరు జారీ చేసిన ప్రకారం ఎన్నిసార్లు పంపించినను మీరు తిరస్కరించుటవలన శ్రీ కోర్టువారు ఈ నోటీసు ద్వారా పంపించడం జరిగింది. ఈ దావా తేది 1-2-2024 వాయిదా కలదు అని ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం వ్రాసియున్నారు. కావున మీరు వాయిదా రోజు అనగా **తేది 1-2-2024 ఉదయం గం॥ 10-30ని॥లకు** మీరుగాని, మీ న్యాయవాది గారి ద్వారాగాని పై కోర్టునకు హాజరై మీ వాదనను తెలియజేయవలెను. లేని యెడల శ్రీ కోర్టువారు మీకు పరోక్షంగా తీర్మానించుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కె.రవిబాబు,
అడ్వకేట్, విజయనగరం

IN THE HONOURABLE COURT OF THE PRINICPAL JUNIOR CIVIL JUDGE - CUM - JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, VIZIANAGARAM
O.S. 4/2020

Between:
Kalla Narasimha Rao ......Plaintiff
And:
Kalla Rama Surappadu and others ......Defendants

NOTICE

To:
D4. H.D. Gaayani D/o Peram Hari Babu, aged about 26 years, Hindu, resident of Plot No. 6, Door No. 1-56-9, 1st Floor, Sector I, M.V.P. Colony, Visakhapatnam.

Please take notice that the plaintiff filed the above petition against you and others and the above matter stands posted to 05.02.2024 for your appearance before the above said Honourable Court. Therefore, you have to appear before the above said court either personally or through an Advocate duly authorized at **10-30 A.M., on 05.02.2024** before the above court. Failing which the matter will be decided as per the material available on record.

CH.RAMBABU
Advocate for the Petitioner
Vizianagaram

పలుచోట్ల జాతీయ బాలికా దినోత్సవం

ప్రజాశక్తి- విశాఖపట్నం : పెద వాల్తేరులో శాంతి ఆశ్రమ ఉన్నతపాఠశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, విశాఖపట్నం శాఖ కోశాధికారి డాక్టర్ మురళీమోహన్ పాల్గొని బాలికల్లో రక్తహీనతకు కారణమయ్యే హుక్ వార్మ్ జీవితచక్రంపై ఆరోగ్య అవగాహన కల్పించారు. చెప్పులు లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. బెల్లం, నువ్వుల గింజలు, ములగ ఆకుపచ్చ ఆకు కూరలు, బచ్చలికూర, బీన్స్ వంటి ఇనుము అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలన్నారు.ఆడపిల్లలందరికీ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ సిరప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో త్రినాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పాఠశాల ఇంచార్జి బివిఆర్.రెడ్డి, హెచ్ఎం ఎస్.కృష్ణవేణి, ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి పాల్గొన్నారు.

బాలికలు స్వీయ రక్షణకు ప్రాధాన్యతనివ్వాలి

ములగాడ : ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవడం ద్వారా బాలికలు స్వీయరక్షణకు ప్రాధాన్యతను ఇవ్వాలని సెయింట్ ఆన్స్ కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు ఎ.రోజా అన్నారు. బుధవారం కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఐపిఎస్ భాగ్యలక్ష్మి బాల్య వివాహాలపై, వై.అనసూయాదేవి బాలికల అక్రమ రవాణాపై, స్టాటిస్టిక్స్ అధ్యాపకురాలు అనూష మహిళా చట్టాలపై, గణిత శాస్త్ర అధ్యాపకురాలు సునీత మహిళలపై జరుగుతున్న దాడులపై అవగాహన కల్పించారు. జాతీయ యువ సమ్మేళనంలో పాల్గొన్న కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ రొంగలి ఉజ్వలను సత్కరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, వి.అంజలీ దేవి పాల్గొన్నారు.



బాలికలకు టానిక్‌లు అందజేస్తున్న డాక్టర్ మురళీ మోహన్

పద్మనాభం: మండలంలోని కృష్ణాపురం కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం ప్రాంగణంలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గ్రేస్ లిల్లీ మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని, ఆకాశమే హద్దుగా ఉన్నతస్థానానికి చేరుకోవాలన్నారు. తమ ఆలోచనలకు పదునుపెట్టి, స్వీయస్వావలంబనతో ముందడుగు వేయాలని సూచించారు.

నర్సీపట్నంటౌన్: స్థానిక గిరిజన బాలికల హాస్టల్‌లో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గీతాకృష్ణ మాట్లాడుతూ,బాల్య వివాహాలతో చిన్న వయసులోనే మరణాలు సంభవించడం జరుగుతుందన్నారు. బాలికలను చదివించాలని ఉద్యోగం సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. నూతన విద్య విధానంతో ఎక్కువ మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. బాలికలను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం కార్యదర్శి పి.రాజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

భ్రూణ హత్యల నివారణపై ప్రత్యేక దృష్టి

సబ్బవరం : రాష్ట్రంలో భ్రూణ హత్యల నివారణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రత్యేక దృష్టి సారించినట్లు కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక కెజిబివి స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో బాలికల బంగారు భవితకు అందరం చేతులు కలుపుదాం పేరిట రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ, వారి హక్కులు, ఆరోగ్యం, విద్య, సంక్షేమంపై కమిషన్ డేగ కళ్లతో పర్యవేక్షిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి. సత్యనారాయణ, గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ ఎస్.రూపవతి, చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ వి.లలిత కుమారి, సిఐ పి.రమణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.సూర్యనారాయణ, ఎంఇఒలు ఎస్.లక్ష్మణరావు, బి.సూర్యనారాయణ మూర్తి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ పద్మావతి, కెజిబివి ప్రిన్సిపాల్ ఎ.మృదుల, మెడికల్ ఆఫీసర్ సిహెచ్.ఆషా తదితరులు పాల్గొన్నారు.

మునగపాక : స్థానిక జగనన్న కాలనీలో జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని మ్యాజిక్ బస్సు ఏఈ పాలకొండ రమేష్ ఆడపిల్లలు పుట్టనిద్దాం, బతకనిద్దాం ఎదగనిద్దాం, ఆడపిల్లలు దేశానికి గర్వకారణం అనే నినాదంతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ పాల్గొన్నారు.

సర్వమతాల ఐక్యతతో శాంతిస్థాపన

ప్రజాశక్తి- సీతమ్మధార : సర్వమతాల ఐక్యతతో శాంతి స్థాపన సాధ్యమని గాంధీసెంటర్ అధ్యక్షులు ఆచార్య వి బాల మోహన్‌దాస్ అన్నారు. బుధవారం డాక్టర్ ఎల్‌బి కాలేజ్ ప్రాంగణంలోని గాంధీ సెంటర్ సెమినార్ హాల్లో గాంధీ సెంటర్, బివి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మొనీ, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థల ఆధ్వర్యంలో 'గాంధీ మత సామరస్యం' అంశంపై సెమినార్ నిర్వహించారు. హైదరాబాద్ విజయ విహారం ఎడిటర్ రమణ మూర్తి మాట్లాడుతూ కలిసి జీవించడం భారత వారసత్వ మన్నారు. గాంధీ బోధనలకు తగిన ప్రాధాన్యత లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. సమావేశం లో సంస్థ ఛైర్మన్ నరవ ప్రకాశరావు, డాక్టర్ రావిప్రోలు సుబ్రమణ్యంశాస్త్రి పాల్గొన్నారు. రమణమూర్తి రాసిన పుస్తకాలను ప్రదర్శించి, అందరికీ ఉచితంగా అందజేశారు. సభికులతో శాంతి ప్రతిజ్ఞ చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- వేపగుంట: పద్మనాభనగర్ 11కెవి ఫీడర్‌లో మరమ్మతులు, విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు తొలగింపు వచ్చి పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ నెల 25న గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందనిఎపిఇపిడిసిఎల్ మూడోజోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి ప్రసాదరావు తెలిపారు. పద్మనాభపురం, కంపరపాలెం కాలనీ, జనతా కాలనీ, నందమూరి నగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైసిపి ద్వంద్వ వైఖరిని గ్రహించాలి

ప్రజాశక్తి -గాజువాక : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, నిర్వాసిత కార్మికులకు న్యాయం చేసే విషయంలో స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్న వైసిపి ద్వంద్వ వైఖరిని ఉక్కు కార్మికులు గ్రహించాలని టిడిపి కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పెదగంట్యాడలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, ఉద్యమిస్తున్న కార్మికులకు సంఘీభావంగా మూడేళ్ల క్రితం టిడిపి మాజీమంత్రి గంటాశ్రీనివాసరావు రాజీనామా చేస్తే, ఆనాడు దానిని ఆమోదించకుండా, త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఇప్పుడు రాజీనామా ఆమోదించారన్నారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమాన్ని తనపై ఉన్న కేసుల మాఫీకి కేంద్రానికి తాకట్టు పెట్టిన సిఎం జగన్‌రెడ్డి, ఇపుడు గంటా రాజీనామా ఆమోదంతో వైసిపి నిజ స్వరూపాన్ని బయటపెట్టారన్నారు.కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, పులి రమణారెడ్డి, వార్డు అధ్యక్షులు. నమ్మి అప్పారావు. సీతానగరం మాజీ సర్పంచ్ నక్క సింహాచలం. టిఎన్‌టియుసి నేత నమ్మి సింహాద్రి పాల్గొన్నారు.

సమతా భావన పెంపొందించడమే లక్ష్యం



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐద్వా నేతలు

ప్రజాశక్తి- ఆనందపురం : నేటి బాలల్లో రాజ్యాంగం విలువలపై గౌరవం, కుల, మత, భాష, లింగ, ప్రాంత జాతి తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనన్న సమతా భావన పెంపొందించడమే లక్ష్యమనిఐద్వా నేత కె.నాగరాణి అన్నారు. బుధవారం బొడ్డపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఐద్వా, పాఠ శాల సిబ్బందితో కలిసి 'ప్రతి హృదయంలో రాజ్యాంగం' నినాదంతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాజ్యాంగం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో దుర్గ, రామలక్ష్మి పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం



షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మనోహర్

ప్రజాశక్తి-ఆనందపురం : ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని జివిఎంసి మాజీ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి తాడి మనోహర్ అన్నారు. బుధవారం విశాఖ దసపల్లా హోటల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా ఆనందపురంలో విలేకరులతో మాట్లాడుతూ, షర్మిల అడుగుజాడల్లో నడుస్తూభీమిలిలో కాంగ్రెస్‌కు పునరుత్తేజం తెచ్చేందుకు కృషిచేస్తానని, అధిష్టానం ఆదేశిస్తే భీమిలి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్నారు కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ గుంపా గోవింద్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

ఐక్యపోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఐక్యపోరాటంతోనే సమస్యలను పరిష్కరించుకుందామని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆఫీసర్స్, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు స్పష్టం చేశారు. బుధవారం పబ్లిక్ లైబ్రరీలో నిర్వహించిన విశాఖపట్నం జిల్లా సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షులు ఆడారి నాగరాజు మాట్లాడుతూ 2012 నుంచి హెచ్ఆర్ఎ, ఇతర బకాయిలను ప్రభుత్వం చెల్లించలేదన్నారు.

కార్యదర్శి ఎ.నారాయణరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు మెడిక్లెయిమ్ ద్వారా అవుట్ పేషెంట్ మందుల ఖర్చులను రీయింబర్స్‌మెంట్‌ను ప్రస్తుతం ఏడాదికి ఇస్తున్న రూ.నాలుగు వేలనురూ.20వేలకు, 70ఏళ్ల దాటిన వారికి రూ.30వేలకు పెంచాలన్నారు. ఇన్ పేషెంట్ క్లెయిమ్ రూ.రెండు లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇపిఎస్ 95 పెన్షనర్లకు హైయెస్ట్ పెన్షన్ చెల్లించాలని కోరారు.ఉపాధ్యక్షులు దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. సహాయ కార్యదర్శి శ్రీ ఎస్ విశ్వేశ్వరరావు, ఎస్ విశ్వేశ్వరరావు , డి.ఆర్ మోహన్‌రావు , శివాజీ పాల్గొన్నారు

కంటైనర్ సబ్‌స్టేషన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు అక్కయ్యపాలెం ఎన్జీవోస్ కాలనీ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్ట్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన కంటైనర్ సబ్‌స్టేషన్ పనులను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు బుధవారం పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వార్డులో పెరుగుతున్న జనాభా, విద్యుత్ వినియోగానికి అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ ఒకటో జోన్ డిఇఇ సింహాచలం నాయుడు, ఎడిఇ విద్యాసాగర్, ఎఇ రామరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, బలుసు జగదీశ్, బొడ్డేటి కిరణ్, రవిబాబు, పొండవ శ్రీను, రేవాతిరావు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, చిప్పాడ, దివీస్ ల్యాబొరేటరీ ఆధ్వర్యాన జివిఎంసి ఒకటో జోన్ పరిధి చిట్టివలస డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హైస్కూల్ , జెడిపి బాలికల హైస్కూల్ విద్యార్థులకుబుధవారం మోడల్ పేపర్లతో కూడిన స్టడీ మెటీరియల్‌ను ఎంఇఒ ఎం.శివరాణి అందజేశారు

సమాజంలో అందరికీ సమానావకాశాలు

- గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్

ప్రజాశక్తి- మధురవాడ : సమాజంలో అందరికి సమానావకాశాలు లభించినప్పుడు దేశ ప్రజాస్వామ్యం మరింతగా బలోపేతం అవుతుందని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ అన్నారు. బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన సంవాద్ ప్రారంభోత్సవంలో 'భారతదేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం' అనే అంశంపై సదస్సులో మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందన్నారు. రాజకీయ వ్యవస్థలో ఉన్నత ఆశయాలు గల వ్యక్తుల సమూహం పెరిగినప్పుడే సమాజంలో మార్పు, ముఖ్యంగా రాజ్యాంగబద్ధంగా దేశ పురోభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయ నాయకులు ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో పాటు, ఆ నమ్మకాన్ని సడలనీయకుండా వ్యవహరించాలన్నారు. సమాజంలో మార్పును కోరుకునే వ్యక్తిగా తాను రాజకీయాలలోకి ప్రవేశించినట్లు శ్రీభరత్ వెల్లడించారు. ప్రజావాణిని చట్ట సభలలో వినిపించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బండి కామయ్య అధ్యక్షత వహించిన డైరక్టర్ ప్రొఫెసర్ చిన్నయ్యసూరి మాట్లాడుతూ, భారతదేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఉన్నతిని, కాలానుగుణంగా వస్తున్న మార్పులను వివరించారు. అలాగే సంవాద్ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలిపారు.

ఘనంగా డ్రైవర్స్ డే



కేకు కట్ చేసి పంపిణీ చేస్తున్న డిపో మేనేజర్ ప్రవీణ

ప్రజాశక్తి- ములగాడ : గాజువాక ఆర్‌టిసి డిపోలో బుధవారం డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రవీణ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డ్రైవర్లందరికీ డిపో మేనేజర్ ప్రవీణ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు

- విద్యార్థులకు కెరీర్ పై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం: యువత చదువుపై దృష్టి పెట్టి, ఉన్నత విద్యాభ్యాసంతో ఉత్తమ భవిష్యత్‌ను సాకారం చేసుకోవాలని వృక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు కాకర సురేష్ కుమార్ అన్నారు. బుధవారం వెల్లంకి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఉమెన్ ఎంపవర్మెంట్ అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ సభ్యులు సాడి శంకర్, కిరణ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గాజువాక వైసిపిలో గ్రూపుల గోల!

- టికెట్ కోసం ప్రయత్నాల్లో విజయనగరం బాట
- బొత్స ఝాన్సీతో భేటీ.. సమాలోచనలు
- పట్టునిరూపణకు పోటాపోటీ యత్నాలు



బొత్స ఝాన్సీని కలిసిన గాజువాక వైసిపిలోని ఒక వర్గం నేతలు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక వైసిపిలో గ్రూపు విభేధాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. తాజా, మాజీ సమన్వయకర్తలకు అనుకూలంగా ఉన్న గ్రూపులు పోటాపోటీగా బలప్రదర్శన చేస్తూ, గాజువాక టిక్కెట్‌కు ప్రయత్నాలను కొనసాగిస్తూ పట్టునిరూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే విశాఖ పార్లమెంటరీ స్థానం వైసిపి సమన్వయకర్తగా నియమితులైన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీరాణిని విజయనగరం వెళ్లి కలిసి వస్తున్నారు.
గాజువాక నియోజకవర్గం వైసిపి సమన్వయకర్తగా ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నెలరోజుల క్రితం వరకు కొనసాగారు. ఈ నేపథ్యంలో తనకే ఎమ్మెల్యే టిక్కెట్ వస్తుందన్నంతగా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. ఇంతలో గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇచ్చేందుకు చేసిన సర్వే నివేదికలు, మారుతున్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు)ను వైసిపి అధిష్టానం నియమించి గ్రూపు విబేధాలకు తెరలేపింది. దీంతో గాజువాక వైసిపిలో బాహాటంగానే రెండు గ్రూపులు ఏర్పడ్డాయి. సమన్వయకర్తల మార్పే తప్ప, ఎమ్మెల్యే టిక్కెట్లు కాదంటూ ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఎవరికివారే తమ సత్తాను చూపేందుకు యత్నిస్తున్నారు. ఇందులోభాగంగా మూడు రోజుల క్రితం 21నతాజా సమన్వయకర్త రామచంద్రరావు వర్గం విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని కలిసి వచ్చారు. ఇక బుధవారం తిప్పలు దేవన్‌రెడ్డి వర్గం విజయనగరం వెళ్లి ఆమెను కలిసి వచ్చారు.విశాఖ ఎంపీగా గెలవాలంటే తమ సహకారం ఉండాలని, అదే సమయంలో తమకు టిక్కెట్ వచ్చేలా చూడాలంటూ ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి సత్తిబాబుతో ఉన్న సన్నిహిత సంబంధాలతో తన కొడుకుకు టిక్కెట్ కోసం ఎమ్మెల్యే నాగిరెడ్డికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అయితే చందుకు టిక్కెట్ కోసం మంత్రి అమర్నాథ్ చూస్తున్నట్లు సమాచారం ఇలా గాజువాకలోని వైసిపి గ్రూపులు విజయనగరం బాట పడుతూ, బలనిరూపణతోపాటు టిక్కెట్‌కోసం యత్నాలు సాగించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఎవరికి వారే లాబీయింగ్ ముమ్మరం చేస్తుండడంతో చివరకు ఎవరిది పైచేయి అవుతుందోనని పలువురు ఆసక్తి చూస్తుండగా, ఇదే సమయంలో ఒకరికి సీటిస్తే, రెండో వర్గం సహకరిస్తుందాయన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి.

భూయాజమాన్య చట్టం రద్దు చేయాలి

న్యాయవాదుల నిరసన.. అంబేద్కర్‌కు వినతి



అంబేద్కర్‌కు వినతిపత్రం ఇస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ప్రభుత్వం అడ్డగోలుగా తీసుకొచ్చిన భూయాజమాన్య చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని విశాఖ న్యాయవాదులు డిమాండ్ చేశారు. దీపిసా జిల్లా ప్రధాన కోర్టు వద్ద కొన్నాళ్లుగా చేస్తున్న నిరసన దీక్షల్లో భాగంగా బుధవారం దీక్షాశిబిరం నుంచి డాబా గార్డెన్ మీదుగా ఎల్ఐసి బిల్డింగ్ దరి అంబేద్కర్ విగ్రహం వద్దకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పాత జైల్ రోడ్డు మీదుగా మళ్లీ జిల్లాకోర్టులోని రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు చేరుకున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మేయర్ గొలగాని, కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు సీతమ్మధార సృజన పార్కు వద్ద రూ.20లక్షల గడపగడపకు నిధులతోచేపట్టే బిటి రోడ్లు, డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎఇ శ్రీనివాసరావు, స్థానిక నేతలు మురళీకృష్ణరెడ్డి, ప్రవీణ్ వర్మ, సత్యనారాయణ, సెక్యూరిటీ శ్రీను, లింగేశ్వరరావు, అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.

స్వరూప్ తల్లిదండ్రులకు పరామర్శ



పరామర్శిస్తున్న రాజకీయ నేతలు

ప్రజాశక్తి- వేపగుంట : పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్‌పూర్ వద్ద ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన 94వ వార్డు కృష్ణానగర్‌కు చెందిన రైల్వే ఉద్యోగి ఎర్రా స్వరూప్ కుటుంబసభ్యులను టిడిపి, జనసేన, కాంగ్రెస్‌నేతలు బుధవారం పరామర్శించారు. పిన్నవయస్సులోని రైల్వేలో డిప్యూటీ మేనేజర్ స్థాయి ఉద్యోగం చేస్తూ ఎంతో భవిష్యత్ ఉన్న స్వరూప్ మరణం విచారకరమన్నారు స్వరూప్ తల్లిదండ్రులు నాగరాజు, చిన్నతల్లిని ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో జనసేన నేత శివశంకర్, వార్డు అధ్యక్షుడు పిన్నింటి పార్వతి, 93, 94, 95వార్డుల కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్లా శ్రీనివాస్, ముమ్మన దేవుడు, కాంగ్రెస్ నేత బొడ్డేపల్లి గాంధీరావు, కంచిపాటి మధు తదితరులు ఉన్నారు.

601 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం :జివిఎంసి నాలుగో వార్డు కె నగరపాలెం -2 వార్డు సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించి, 601 మందికి వైద్య పరీక్షలుచేశారు. ఉచితంగా మందులు అందజేశారు. 343 మంది మహిళలు, 258 మంది పురుషులు, 51 మంది పాఠశాల విద్యార్థులు, ఐదుగురు గర్భిణులు వైద్య సేవలు పొందారు. 63 మందికి నేత్ర వైద్యపరీక్షలు చేశారు

రోగి ఇంటి వద్దకే నేత్ర వైద్యం / వినూత్న సేవలకు ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి శ్రీకారం

ప్రజాశక్తి - ఆరిలోవ : రోగులకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చే దిశగా ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి మరో అడుగు ముందుకేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుబంధంగా ఇక నుంచి ఇంటి వద్దకే నేత్ర వైద్యసేవలు అందించేందుకు సిద్ధమైంది. గత ఏడాది స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ సౌజన్యంతో హోంకేర్ నేత్ర పరీక్ష సేవలను ప్రముఖ సినీనటి శ్రీలీలతో ఆవిష్కరింపజేశారు. ఆసుపత్రికి స్వయంగా రాలేని శారీరక ఇబ్బందులున్న వ్యక్తులు, వృద్ధులు, వికలాంగులకు నేత్ర వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో ఈ సేవలను ప్రారంభించామని,. ఆసుపత్రికి 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వారి. ఇంటి వద్దకే నిపుణులైన వైద్యసిబ్బంది వెళ్లి కంటి ఆరోగ్యసేవలు అందిస్తారన్నారు. శిక్షణ పొందిన విజన్ టెక్నిషియన్స్ లేదా ఆప్టోమెట్రిస్ట్ రోగికి సమగ్ర కంటి పరీక్షను నిర్వహించి, అవసరమైతే వీడియో కాల్‌లో నేత్రవైద్యనిపుణులను సంప్రదించి, దృష్టి పరీక్షలు, అధునాతన నేత్ర పరిశోధనలు నిర్వహిస్తారు. నేత్ర వైద్యుల సూచనల మేరకు ఆపరేషన్ అవసరమైతే రోగులను ఆసుపత్రికి తరలిస్తారు. కంటి రోగులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి వర్గాలు కోరాయి. మరింత సమాచారం కోసం 6302432118 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు.

సోములుకు శోభన్‌బాబు విశిష్ట సేవా పురస్కారం



నందవరపు సోములను సత్కరిస్తున్న సినీ తారలు

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు పద్మనాభనగర్‌కు చెందిన నందవరపు సోములకు శోభన్ బాబు విశిష్ట సేవా పురస్కారాన్ని లభించింది. తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి, సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రముఖ సినీనటులు ఆమని, రోజా రమణి నుంచి పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత సోములును నిర్వాహకులు సత్కరించారు.36ఏళ్లుగా సోములు చేస్తున్న సామాజిక, సాంస్కృతిక సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక శోభనబాబు పురస్కారం దక్కడంపై పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ ఇలాంటి పురస్కారాలు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తుందన్నారు .

టిడిపి హయాంలో బిసిలకు ప్రాధాన్యత



బ్రోచర్లను అందజేస్తున్న రాజుబాబు, ఇతర టిడిపి నేతలు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని వేములవలసలో టిడిపి జయహో బిసి కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేములవలసలో భారీబహిరంగ సభ అనంతరం పెద్దిపాలెం వెల్లంకి మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ, టిడిపి పాలనలో బిసిలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటినీ నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించి, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యతను బిసిలంతా తమ భుజస్కందాలపై వేసుకోవాల్సిన అవసరం వచ్చిందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పాసర్ల ప్రసాద్, మీసాల సత్యనారాయణ, గనిరెడ్డి రమేష్, తమ్మిన విజయకుమార్, బుద్ధ త్రినాథ్, ఎర్నాకుల జగదీశ్వరరావు, డొకర అప్పలనారాయణ, గొల్లగాని సన్యాసిరావు, దేవగుప్త రమేష్, అంగటి రాము, వానపల్లి సత్య, బొద్దాపు శ్రీనివాస, పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు

యుజిసి నెట్ జాతీయ టాపర్‌కు అభినందన



అప్పలరాజును అభినందిస్తున్న సహచర ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -తగరపువలస : యుజిసి నెట్ 2023-24లో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన భీమిలి మండలం, మజ్జిపేట జెడ్‌పి హైస్కూల్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.అప్పలరాజును బుధవారం కొత్తపేట, తగరపువలసకు చెందిన పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. యుజిసి నిర్వహించిన 2023-24 యుజిసి నెట్ ప్రవేశ పరీక్షలో 300 మార్కులకు గాను 234 మార్కులు సాధించి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు స్థానంలో నిలిచారు.అప్పలరాజును సహచర ఉపాధ్యాయులు, మిత్రులు, ఫర్ యువర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

వైసిపి బహిరంగసభకు స్థల పరిశీలన



ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలి స్తున్న మంత్రి అమర్, సుబ్బారెడ్డి

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో జోన్ సంగివలసలో దాదాపు 12 ఎకరాల విస్తీర్ణంలో, ఈ నెల 27న నిర్వహించనున్న వైసిపి ప్రాంతీయ సమావేశం, బహిరంగసభ ఏర్పాటుకు గుర్తించిన ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి బుధవారం పరిశీలించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే ఈ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు. కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సభలో పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నట్లు ప్రకటించారు.వేదిక, ప్రాంగణం, హెలీపాడ్, పార్కింగ్‌పై సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించారు

27న వైసిపి సభను జయప్రదం చేయండి

గోపాలపట్నం : ఈనెల 27న ముఖ్యమంత్రి జగన్ పాల్గొనే వైసిపి బహిరంగ సభను జయప్రదం చేయాలని, జివిఎంసి కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు కోరారు. బుధవారం స్థానిక కుమారి కల్యాణ మండపంలో 91, 92 వార్డుల కార్యకర్తల సమావేశం నిర్వహించి, సభ విజయవంతంపై చర్చించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, జి అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కంపర కోటీశ్వరరావు, ఇవి. రమణ, బండారు శ్రీనివాసరావు, అక్కిరెడ్డి నాగరాజు, దానియేలు, మనోహర్, జగదీష్, పసుపురెడ్డి రమణ, ఓ అప్పలరాజు, కడిమి రామకృష్ణ, తంబిరెడ్డి, చుక్క వెంకటరమణ, శివ, అప్పన్న, సురేష్, వాసు, గొడ్డు నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

షర్మిలను కలిసిన ముత్యాలు



షర్మిలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెర్రిపోతుల ముత్యాలు

ప్రజాశక్తి -గాజువాక :ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ను గాజువాక నియోజవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు జెర్రి పోతుల ముత్యాలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపట్టిన తర్వాత ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా బుధవారం దసపల్లా హోటల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కలిశారు. వార్డు అధ్యక్షులు యరబాల భూలోక, ఎంఎస్.వర్మ, పాల్గొన్నారు.

రాజ్యాంగ అభివృద్ధిలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకం

సెమినార్‌లో పలువురు వక్తలు

ప్రజాశక్తి- సబ్బవరం

భారత రాజ్యాంగ అభివృద్ధిలో న్యాయవ్యవస్థ పాత్ర చాలా కీలకమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మండలంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ న్యాయ శాస్త్రానికి భారత న్యాయవ్యవస్థ సహకారం-ఇటీవల పరిణామాలు' అనే అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య మాట్లాడుతూ రాజ్యాంగ అభివృద్ధికి న్యాయవ్యవస్థ సహకారంపై సెమినార్ నిర్వహించినందుకు యూనివర్శిటీ అధికారులను అభినందించారు. ఏపి హైకోర్టు మాజీ న్యాయమూర్తి డివిఎస్ఎస్ సోమరాజులు మాట్లాడుతూ ఎస్ఆర్ బొమ్మై తీర్పు, ఇతర రాజ్యాంగ మైలురాళ్ల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఢిల్లీ నేషనల్ లా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రణబీర్ సింగ్ మాట్లాడుతూ ఆర్టికల్ 21 ప్రాధాన్యతను వివరించారు. పౌరులందరూ గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు సుప్రీం కోర్టు అనేక రకాలుగా ఆర్టికల్ 21ను నిర్వచించిందని తెలిపారు. సామాజిక ప్రజాస్వామ్యాన్ని స్థాపించే రాజ్యాంగ విలువపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఉటంకిస్తూ సమాజాన్ని, ముఖ్యంగా అట్టడుగు వర్గాలను ఉద్ధరించడంలో ప్రగతిశీల న్యాయశాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో గోవా హెచ్‌ఎన్ఎల్ఆర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ వెంకటరావు, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ నందిని మాట్లాడారు.



మాట్లాడుతున్న వక్త

నేడు ఎ.బాలకృష్ణ సంస్మరణ సభ

ప్రజాశక్తి- అనకాపల్లి



సిపిఎం సీనియర్ నాయకులు, రైతు ఉద్యమ నేత కామ్రేడ్ ఎ.బాలకృష్ణ సంస్మరణ సభ ఈ నెల 25న గురువారం సాయంత్రం 3 గంటలకు అనకాపల్లి గవరపాలెం వివి.రమణ రైతు భారతి భవనంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు, అభిమానులు, కార్మికులు, రైతులు, ప్రజలు హాజరై ఈ సంస్మరణ సభను జయప్రదం చేయాలని లోకనాథం కోరారు.



వైఎస్.షర్మిలకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేతలు శ్రీలక్ష్మి, చిన్నబ్బాయి

సిపిఎస్ రద్దు, 30 శాతం ఐఆర్ఎస్‌పై షర్మిలకు వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

సిపిఎస్ రద్దు, 12వ పిఆర్‌సిలో 30 శాతం మధ్యంతర భృతిను కాంగ్రెస్ పార్టీ ఎజెండాలో చేర్చాలని కోరుతూ ఏపిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిలకు యుటిఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వత్సవాయి శ్రీలక్ష్మి, గొంది చినబ్బాయ్ బుధవారం షర్మిలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఈ రెండు విషయాలపై విధానపరమైన నిర్ణయాలను త్వరలోనే తమ అజెండాలో చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని నిరసన



పని ప్రదేశంలో నినాదాలు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

ప్రజాశక్తి-దేవరాపల్లి

ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించాలని, పథకానికి 2024 బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయించాలని, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని కోరుతూ మండలంలోని తామరబ్బ, దేవరాపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన బుధవారం పని ప్రదేశాల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు బిటి.దొర మాట్లాడుతూ జిల్లాలోని గతేడాది వంద రోజులు పనులు పూర్తి చేసిన కూలీలు ఈ ఏడాది ఆరు వారాలు నుండి పనులు చేస్తున్నారని, వారికి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా రూ.700 కోట్లు బకాయి ఉందని చెప్పారు. ఈ బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో పండగ రోజుల్లో కూడా కూలీలు పస్తులుండాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం చేసిన పనులకు కూడా నేటికీ బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఉపాధి చట్టానికి లక్ష కోట్లు కేటాయించాలని, ఆధార్ అనుసంధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు కూలి రూ.600 చెల్లించాలని, వేసవి అలవెన్స్, పరికరాల అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం కమిటీ ఛైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు సింధుజా దంపతులచే ఘనంగా నిర్వహించారు. వధూవరులుగా అలంకృతమైన గౌరీపరమేశ్వరుల కళ్యాణం విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించి అనంతరం ఆలయ పురోహితులు నేతేటి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. అనంతరం సారె ఊరేగింపులో తీన్మార్, బ్యాండ్, సన్నాయిమేళం, తాడుపెద్దు సేవ వంటి మేళతాళాల నేపథ్యంలో డిజే దరువుల మధ్య సాగింది. ఈ ఊరేగింపును పట్టణ సిఐ జి శంకర్రావు ప్రారంభించారు. అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల బాబూరావు, నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, పెంటకోట జగది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : కొత్త, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని డైట్ కళాశాల అధ్యాపకులు అన్నారు. స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాల ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ సంయుక్తంగా అనకాపల్లి జిల్లా కొప్పాక గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో 'పాఠశాలలు/ కమ్యూనిటీలలో ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఔట్రీచ్ ప్రోగ్రామ్" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పదో తరగతి విద్యార్థులు పాల్గొని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆవిష్కరణల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎ.దేవి ప్రసాద్ రోజువారీ జీవితంలో ఆవిష్కరణల ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ వివి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రేరేపించారు.

పలు రహదారులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-చోడవరం : నియోజకవర్గంలోని పలు రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, ఈనెల 27న టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సీకయ్యపాడు, చలిసింగి రోడ్డుకు రూ.95 లక్షలు, తిమ్మన పాలెం, బెన్నవోలు మీదుగా బుచ్చయ్యపేట రోడ్డుకు ఒక కోటి 12 లక్షల రూపాయలు, సీతయ్యపేట-తోటకూర పాలెం రోడ్డుకు ఒక కోటి 12 లక్షల రూపాయలు, రాజాం నుండి మల్లం వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు ఒక కోటి 56 లక్షల రూపాయలు, రాజాం నుండి తట్టబంద రోడ్డుకు కోటి రూపాయలు, రావికమతం నుండి కింతలి రోడ్డుకు ఒక కోటి 59 లక్షల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. ఈ నెలలో టెండర్ ప్రక్రియ పూర్తయి వచ్చేనెల మొదటి వారం నుండి పనులు ప్రారంభిస్తారని ధర్మశ్రీ తెలిపారు.

టిడ్కో గృహాల హక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని జివిఎంసి 82వ వార్డు మూడు, నాలుగు సచివాలయాల పరిధిలోని టిడ్కో లబ్ధిదారులకు బుధవారం ఇళ్ల హక్కు పత్రాలను ఆ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుందరమైన టిడ్కో గృహాలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, పూర్తి హక్కులతో రిజిస్ట్రేషన్ చేసి, పేద లబ్ధిదారులకు అందజేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పలక సత్యనారాయణ, వైసిపి నాయకులు అల్లు త్రినాధ్, చవితిన నూకరాజు, చింతా రాంజీ, సింగంపల్లి నాగరాజు, ఈతలపాక మంగరాజు, కోన ఉమ, డొంక సత్తిబాబు పాల్గొన్నారు.

'మహిళలను మోసగిస్తున్న జగన్'

ప్రజాశక్తి- అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆసరాకు బదులు మహిళలకు టోకరా వేస్తున్నారని, అక్క చెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే ఆచరణలో వారిని మోసం చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్ష కట్టి ఉక్కు పాదం మోపిన జగన్ రెడ్డి ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తామని చెప్పడం సిగ్గుమాలిన చర్య కాదా? ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో అందరికీ రుణాలు మాఫీ చేస్తానని చెప్పి మహిళలు ఓట్లు దండుకొని తరువాత 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్నవారికి మాత్రమే మాఫీ చేస్తున్నానని ప్రకటన చేసి మహిళలను మోసం చేశారన్నారు. మహిళలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలలో కేవలం 3 లక్షలకు మాత్రమే వడ్డీ రాయితీ ఇస్తున్నారని, ఈ మూడు లక్షలకు కూడా 0 వడ్డీ కేంద్రమే భరిస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొణతాల రత్నకుమారి, కొట్నీ ఉమా, వేదుల సూర్య ప్రభ, కాయల ప్రసన్నలక్ష్మి, గొర్లి రమణమ్మ, బొబ్బాది రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-అనకాపల్లి :



ఆర్థిక సాయం అందిస్తున్న పోలీసులు

జిల్లాలోని ఏ.కోడూరు పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంతో మృతి చెందిన బి.సురేష్ కుటుంబానికి పోలీసులు ఆర్థిక సాయం అందించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,93,340 నగదు చెక్, రూ.41,560 ఇతర నగదు చెక్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కెవి.మురళీకృష్ణ చేతుల మీదుగా మృతుని భార్య షర్మిలదేవికు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి బి.శారద, జూనియర్ అసిస్టెంట్ ఎం.వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా టెన్త్ సిబిఎస్ఇ విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్‌లో 10వ తరగతి సిబిఎస్ఇ విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కెనెన్ జాన్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో చదవి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబుల్ కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపాల్ రూపనంద, అకడమిక్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

సిఐకి ప్రజా సంఘాల సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను ప్రజాసంఘాల నేతలు బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిన్నియాదవ్, ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదికొండ మాణిక్యాలరావు, కోశాధికారి బొడ్డు సోమరాజు, సహాయక కార్యదర్శి నరిసే చిరంజీవి, నటభూషణ శోభన్ బాబు సేవా సంస్థ ఛైర్మన్ ముగడ అప్పారావు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న ఆర్‌జెడి జ్యోతి కుమారి

ఎంఇఒ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండల విద్యాశాఖ కార్యాలయాన్ని విశాఖ రీజియన్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జెడి) జ్యోతి కుమారి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సిబ్బంది సహకరించాలని సూచించారు. మండలంలో విద్యా ప్రగతికి సంబంధించి సమీక్ష చేశారు. సీతయ్య పేట ఉన్నత పాఠశాలలో తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.కాశీ విశ్వేశ్వరరావు, జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు గారపాటి విష్ణు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బికెల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : గ్రామాల్లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అత్యున్నత సేవలతోపాటు పశువులకు మెరుగైన వైద్య సేవ అందిస్తున్నామన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని మారేపల్లి, కలిగొట్ల గ్రామాల్లో సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య అందిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కర్రి సత్యం, ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో శతం పట్టు రామ కోవెల వద్ద బుధవారం సీతారాముల తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సీతారాముల ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం మహిళల చిడతల పోటీలు, జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పందెం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. రాత్రి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజ్ శ్రీనివాసరావు, సర్పంచి దాడి ఎరుకునాయుడు, ఎంపిటిసి ఏటుకూరు రాజేష్, విశాఖ డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, జనసేన నాయకులు కుంచ అంజిబాబు, కుంచా నాగేశ్వరరావు, కుంచా శ్రీరామ్మూర్తి, టిడిపి నాయకులు ఎం గోవిందరావు పాల్గొన్నారు.

లలిత త్రిపుర సుందరి అమ్మవారికి పూజలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) నివాసం వద్ద శ్రీలలితా త్రిపుర సుందరి అమ్మవారి పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నర్సింగరావుపేటలోని ఎంవిఆర్ నివాస వద్ద ముందుగా వినాయకుని పూజ మొదలుపెట్టి మహాలక్ష్మి మహాకాళి మహా సరస్వతి, లలిత త్రిపుర సుందరి సర్వదేవత ప్రీత్యర్థం, లక్ష కుంకుమ పూజా కార్యక్రమం ముత్యాల వెంకటేశ్వరరావు- సూర్య కుమారి, కుమారుడు రాజేష్ -రమ్య దంపతులు చేతులమీదుగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ముత్యాల సతీష్, వేద పండితులు, అధిక సంఖ్య మహిళలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఆసరా సంబరాలు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని తీడ, కన్నూరుపాలెం, భీమవరం, అచ్చెర్ల, తాళ్లపాలెం గ్రామాల్లో బుధవారం 4వ విడత ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్య నాయుడు మాట్లాడుతూ ప్రతి మహిళకు ఆసరా సొమ్ము వారి బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతుందని చెప్పారు. అనంతరం ఎంఎంఎస్ కర పత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిరికి సత్య నారాయణ, నిమ్మదల సోమేశ్వరరావు, ఎంపిటిసి లగిశెట్టి భవానీగణేష్, అల్లం శంకర్, కరక శేషు, ఎపిఎం శ్రీనివాసరావు, రామకృష్ణ, సత్యారావు మహిళలు పాల్గొన్నారు.

28న ఎల్ఐసి ఏజెంట్ల జనరల్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎల్ఐసి పాలసీ హోల్డర్లు, ఏజెంట్లు సమస్యలపై ఈనెల 28న ఆదివారం విశాఖపట్నం బిఆర్ అంబేద్కర్ భవన్లో విశాఖపట్నం డివిజన్ జనరల్ కాన్ఫరెన్స్ మీటింగ్ ఏర్పాటు చేశామని, ఏజెంట్లు అందరూ భారీ ఎత్తుగా రావాలని అనకాపల్లి ఎల్ఐసి ఏజెంట్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ పెంటకోట సైదు నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లి బ్రాంచ్‌లో వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు గొర్లి శంకర్రావు, సీనియర్ ఏజెంట్లు పీలా శ్రీనివాసరావు, నడిశెట్టి అప్పారావు, మాట్లాడుతూ గ్రూపు ఇన్సూరెన్స్ వయోపరిమితి 69 నుండి 85 సంవత్సరాలకు పెంచాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 12 లక్షల నుండి 25 లక్షలు పెంచి ప్రీమియం తగ్గించాలని, ఎల్ఐసి పాలసీలపై లేట్ ఫీజు, జిఎస్టి రద్దు చేయాలని, కేరళ రాష్ట్ర తరహాలో ఏపీలో కూడా వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి ప్రతి ఏజెంట్‌కు పెన్షన్ సదుపాయం కల్పించాలని, డైరెక్ట్ మార్కెటింగ్ రద్దు చేయాలని, ఏజెంట్‌లకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రొంగలి వెంకట్రావు, సాలాపు సత్యనారాయణ, అలంక నాగేష్, చింతా సురేష్, అయిత రాము, బొద్దపు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏజెంట్ల యూనియన్ నేతలు

జిల్లాలో క్రీడల అభివృద్ధికి పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ రవి పట్టణశెట్టి

ప్రజాశక్తి -అనకాపల్లి

జిల్లాలో ఆటలు, క్రీడల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన చాంబర్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న యువతలోనున్న ప్రతిభను గుర్తించి వారికి సంబంధించిన ఆటలో శిక్షణ ఇవ్వాలన్నారు. ఆయా ఆటల్లో గల మెలుకువలను, నిబంధనల పట్ల క్షుణ్ణమైన అవగాహన కలిగించాలని సూచించారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ, అథ్లెటిక్స్‌లలో తగిన కోచింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్, జిల్లా పరిషత్ సీఈవో పోలినాయుడు, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజులవాణి, ఏపీఐఐసీ జడ్ఎమ్ త్రినాథ్, డిపిఒ శిరీష రాణి, డిఎస్‌డిఓ ఎల్‌వి.రమణ, పిఆర్ ఏఈ వీరు నాయుడు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈవో వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర సహాయ మంత్రి మురళీధరన్

ప్రజాశక్తి-సబ్బవరం

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర విదేశాంగ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలని, అన్ని వర్గాలకు ఆహారం, మౌలిక వసతులు అందించాలని ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఆహార, వైద్య రంగాలలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల వరుసలో ఉన్నదన్నారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా ఉందని చెప్పారు. గ్రామ సడక్ యోజన పథకం కింద పక్కా రోడ్లు, ప్రతి ఇంటికి కుళాయిలు, ఉచిత విద్యుత్తు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు కోటి 40 లక్షల చెక్కును, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ముద్ర రుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ కాశీరాజు, సబ్బవరం సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు మెరుగైన విద్య



మాట్లాడుతున్న సర్పంచ్ కాండ్రేగుల అప్పారావు

ప్రజాశక్తి-మునగపాక

పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. మండలంలోని వాడ్రాపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ ఈ ట్యాబులను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రత్నరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని గున్నెంపూడి, పెద్దమదిన, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబులను జడ్పీటీసీ సభ్యులు దొండ రాంబాబు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు జోగా కొండబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలో మేజర్ పంచాయతీ ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్యాబ్‌లను ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, మండలాధ్యక్షురాలు గజ్జిలపు మాణిక్యకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో దూర దృష్టితో పేద వర్గాల పిల్లలు ఉన్నత స్థానంలో ఉండాలని ఆ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి బుల్లి ప్రసాద్, పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఈ నెల 30, 31 తేదీలలో తణుకులో జరుగు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 15వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా దేవుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మికులకు ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పి 14 నెలలు గడుస్తున్న ఏ ఒక్క కుటుంబానికి పరిహారం చెల్లించలేదని తెలిపారు. ప్రభుత్వం అనుసరిస్తున్న గీతవృత్తి వ్యతిరేక విధానాలను భవిష్యత్తులో ఎదుర్కొనేందుకు ఈ మహాసభలో కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు.

26న గౌతమి పఠన మందిర వార్షికోత్సవం

ప్రజాశక్తి- మునగపాక : ఈనెల 26వ తేదీన జరుగు స్థానిక గౌతమి పఠన మందిరం 49వ వార్షికోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని పఠన మందిర నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవం నేపథ్యంలో పఠన మందిరం ఆవరణలో బుధవారం ఉదయం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, మధ్యాహ్నం 2 గంటలకు స్త్రీలకు మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. 25న సాయంత్రం నాలుగు గంటల నుండి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 26న రిపబ్లిక్ డేను పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు జెండా వందనం, రాత్రి 7 గంటల నుండి అనకాపల్లి చిన్నారులచే భరతనాట్య ప్రదర్శన, ఆదర్శ రైతు కుటుంబాలకు గౌరవ సత్కార కార్యక్రమం అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు.

రామాలయం అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో రామాలయం అభివృద్ధికి ఆ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాస్ రెండు లక్షల రూపాయలు ఆలయ కమిటీకి మంగళవారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలకు, పూజలకు సంబంధించి ఆలయంలో పలు సంగీత, వాయిద్య పరికరాలు, మౌలిక వసతుల కల్పనకు ఈ రెండు లక్షల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోకం స్వామినాయుడు, ఉప సర్పంచ్ వనం దేముడుబాబు, మిడతాడ ప్రసాద్, బోకం రాము, వేచలపు దేముడు బాబు, కళ వెంకట్రావు, గోపాల్, సత్యం రమణ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- సబ్బవరం : మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. మెనూను పరిశీలించి భోజనం రుచి చూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థుల రక్షణ నిమిత్తం తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో గురుకులాల సమన్వయాధికారి ఎస్.రూపవతి, ఎంఇఒ ఎస్.లక్ష్మణరావు, పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్‌వివి.సత్యారావు, వి.భీమారావు పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-సబ్బవరం : రహదారి భద్రత మనందరి బాధ్యత అని, ప్రమాదాలు నివారించాలంటే వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సబ్బవరం సిఐ పిన్నింటి రమణ అన్నారు. స్థానిక రేంజర్స్ డిఫెన్స్ అకాడమీలో మంగళవారం రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శ్రీనివాస్ వర్మ, రేంజర్స్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ పోతల సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ'పై ప్రచారం

ప్రజాశక్తి -అనకాపల్లి : పట్టణంలోని జివిఎంసి 81వ వార్డు, నెయ్యిల వీధి, ఒన్ వే ట్రాఫిక్ డౌన్ ప్రాంతాలలో భవిష్యత్తుకు గ్యారెంటీ- బాబు షూరిటీ కార్యక్రమం బుధవారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు చేసి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనకాపల్లి రాము, శేఖర్, మళ్ల సూరిబాబు, భాను, పాల్గొన్నారు.

టిడిపితోనే సుపరిపాలన

పల్లె పలకరింపులో మాజీ ఎమ్మెల్యే అనిత

ప్రజాశక్తి-నక్కపల్లి:తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందుతుందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత తెలిపారు. మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామంలో బుధవారం అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని పలకరించుకుంటూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన హయాంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటిపడిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పాలనకు చరమగీతం పాడాలన్నారు. తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం గెలుపునకు ప్రతి ఒక్కరూ శక్తివంతం లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, నాయకులు వినోద్ రాజు, కొప్పిశెట్టి బుజ్జి, శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిత



పర్యటిస్తున్న ఆర్‌డిఒ జయరాం

భూముల రీ సర్వేపై ఆర్‌డిఒ ఆరా

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే వివరాలపై ఆర్డిఓ జయరాం ఆరా తీశారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడారు. సర్వే జరుగుతున్న గ్రామాల వివరాలను తహసిల్దార్ జానకమ్మను అడిగి తెలుసుకున్నారు. సర్వే పారదర్శకంగా నిర్వహించాలని, గ్రామాల్లో రైతులతో మమేకమై ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. ఇప్పటికే పూర్తయిన సర్వే వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు ఆయా గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ పనులు వేగవంతం చేయాలన్నారు.

ఎస్ఇబి ఎస్ఐగా షేక్ రహీం

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ఐగా షెక్ రహీమ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. ఆయన శ్రీకాకుళం జిల్లా నుంచి బదిలీపై గొలుగొండ వచ్చారు. ఈ సందర్భంగా షేక్ రహీం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా అమ్మకాలను అరికడతామన్నారు. వీటిపై విస్తత ప్రచారం నిర్వహిస్తామన్నారు. గంజాయి నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.



రూరల్ సిఐగా హరి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పని చేసిన రమణయ్య బదిలీ కావడంతో బి.హరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రూరల్ సబ్ ఇన్స్పెక్టర్గా భీమరాజు నియమితులైనట్టు తెలిసింది. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న సన్ఇన్స్పెక్టర్ ధనుంజయ నాయుడు రావికమతం మండలంకు బదిలీ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ హరి మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





రామానాయుడును కలుసుకున్న గ్రామస్తులు

రూ.20 వేల విరాళం

ప్రజాశక్తి - చీడికాడ: మండల కేంద్రంలో ఫిబ్రవరి 1వ తేదీన జరిగే అభయ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు రూ.20 వేల విరాళం అందించినట్లు చీడికాడ గ్రామ సర్పంచ్ గాలి బాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీర్థాన్నికి ఆహ్వానించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులతో వెళ్లగా అందుకు రామానాయుడు సంతోషంగా తీర్థం జరుపుకోవాలని విరాళాన్ని అందజేశారని తెలిపారు. గ్రామ ప్రజల తరపున సంతోషం వ్యక్తం చేశారు. రామానాయుడుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీడికాడ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లపై శిక్షణా తరగతులు



కోటవురట్లలో శిక్షణ ఇస్తున్న సబ్‌రిజిస్టర్

ప్రజాశక్తి-కోటవురట్ల:ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న ఇల్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై బుధవారం కోటవురట్ల సబ్ రిజిస్టర్ నరసింహ మూర్తి నాతవరం, నర్సీపట్నం, మాకవరపాలెం, కోటవురట్ల మండలాల కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అర్హులైన వారందరికీ గ్రామ రెవిన్యూ అధికారి, లబ్ధిదారులు, ఇద్దరు సాక్షులు, సమక్షంలో ఈ కేవైసీ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు అదేవిధంగా గతంలో నిర్మాణం పూర్తి చేసుకున్న కాలనీలకు ఓటిఎస్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు లేకుండా సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శిలు, డిజిటల్ అసిస్టెంట్లు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : గ్రామ సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈనెల 27 నుంచి నవరత్నాలు, జగనన్న శాశ్వత భూహక్కు పథకం ద్వారా పేదలకు అందజేసిన ఇంటి పట్టాలకు రిజిస్ట్రేషన్లు జరగనున్న దృష్ట్యా ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు సబ్ రిజిస్ట్రార్ బంగారి వెంకటేశ్వరరావు తెలిపారు.



కె.కోటపాడులో శిక్షణ ఇస్తున్న సబ్‌రిజిస్టర్

పాడి పశువుల కొనుగోలుకు రుణాలు

ప్రజాశక్తి - మాడుగుల: ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద పాడి పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తహసిల్దార్ పీవీ రత్నం, ఎంపీడీవో మీనా కుమారి సమక్షంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టినాయుడు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీదేవి, వ్యవసాయ శాఖ అధికారి వాసుదేవరావు, పశు వైద్యాధికారులు నరేష్, అరుణ్, మణి, లక్ష్మణ్, యూనియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్లు హాజరయ్యారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి భరోసా కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకమని తహశీల్దార్ పివి రత్నం అన్నారు. నిరుద్యోగులకు పిఎంఈజీపి పథకం కింద రూ.2 లక్షల రుణం బ్యాంకుల నుంచి రుణాన్ని కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు.రైతు భరోసా కేంద్రాల లోని పశు సంవర్ధక సహాయకులు ద్వారా ఇప్పటివరకు ఇండియన్ బ్యాంక్ కు 117, యూనియన్ బ్యాంకుకు 74 , ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు 80 అప్లికేషన్స్ పంపించామన్నారు. అర్హులైన రైతులు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం తో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.




సమావేశంలో చర్చిస్తున్న అధికారులు

వేలంపాట వాయిదా

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం చీమలపాడు శివారు కళ్యాణ పోతురాజుబాబు, పెద్దింటమ్మ దేవస్థానంలో శివ రాత్రి సందర్భంగా నిర్వహించే కొబ్బరి చిప్పలు, తల నీలాల వేలం పాట ఫిబ్రవరి 7కు వాయిదా పడిందని దేవాదాయ ధర్మ దయా శాఖ ఈఓ కెబి ఆశా కిరణ్మయి తెలిపారు. స్థానిక కల్యాణపోతురాజుబాబు దేవాలయం ఆవరణలో పాయకరావుపేట గ్రూప్ టెంపుల్ ఈఓ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం చేపట్టిన వేలం పాటకు ఎవ్వరూ హాజరు కాక పోవడంతో మరోమారు వాయిదా వేశామని ఆమె పేర్కొన్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మార్చి 8 నుండి 10 వరకూ సుమారు మూడు రోజుల పాటు మహా శివ రాత్రి జాతర ఉత్సవాలు నిర్వహిస్తూన్న సంగతి తెలిసిందే. వేలం పాటలో పాల్గొనే వారు నిబంధనల ప్రకారం రూ.లక్షకు సరిపడా సాల్వన్సి ధ్రువ పత్రంతో పాటు రూ.10 వేల ధరావత్తు చెల్లించాలని ఈఓ తెలిపారు.

జనసేన గ్రామ అధ్యక్షులుగా బుజ్జి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేట జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడుగా పిక్కి కోదండరావు (బుజ్జి)ను నియమించారు. ఈ మేరకు పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడిగా పిక్కి కోదండరావు,ఉపాధ్యక్షులుగా వాసుపల్లి నూకరాజు , కార్యదర్శి గొసల అంజి, జాయింట్ సెక్రెటరీగా పిక్కి దేవరాజు ,కోశాధికారి బొందలపు అప్పలరాజును నియమించినట్లు వెల్లడించారు.



కుర్చీలను ఇస్తున్న దాత

హైస్కూల్‌కు కుర్చీల వితరణ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో చోద్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశాఖపట్నంకు చెందిన మాతిరెడ్డి భాస్కరరావు 30 వేల రూపాయల విలువైన కుర్చీలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి.రత్నాజీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలన్నారు. పాఠశాలకు వితరణ చేసిన భాస్కరరావుని ఆమె కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు చిటికెల వెంకటరమణ, సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోద్యం మాజీ సర్పంచ్ ఆదపురెడ్డి ప్రభాకర్, స్కూల్ కమిటీ చైర్మన్‌లు, తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో పరిశీలిస్తున్న ఎంఇఒ

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో పలు పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను బుధవారం ఎంఇఒ కె.నరేష్ పరిశీలించారు. పెదబోదుగల్లం హైస్కూలును పరిశీలించి హెచ్ఎం సత్యనారాయణకు పలు సూచనలు చేశారు. పోలింగ్ బూత్ లలో విద్యుత్ సదుపాయం, ర్యాంప్, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఏమైనా లోపాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యా యులు ఎన్‌విఎస్ ఆచార్యులు, సి.ఆర్.పి అప్పారావు పాల్గొన్నారు.

కోటవురట్ల:రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులకు, వికలాంగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేయాలని తహసిల్దార్ జానకమ్మ తెలిపారు. మండలంలో బుధవారం జల్లూరు, చౌడవాడ, పందూరు తదితర గ్రామాల్లో నిర్మాణం చేపడుతున్న ర్యాంప్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.



లక్ష రూపాయలు విరాళం అందజేస్తున్న దాత

దాతల దాతృత్వం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన ఊటా శ్రీరామ్మూర్తి నర్సీపట్నంలోని షిరిడి సాయి మందిరంలో మండప నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. బుధవారం షిరిడి సాయి ఆలయ కమిటీ సభ్యులకు ఆ అందజేశారు. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ఆలయంలోని జ్ఞాన మందిరంలో శివపార్వతుల విగ్రహాలను తన సొంత డబ్బుతో సమకూర్చారు. ప్రస్తుతం నర్సీపట్నం ఇందిరా మార్కెట్లో కళాసిగా జీవనం సాగిస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయి సేవా సమాజ్ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం షిరిడి సాయి సేవాసమాజ్ అధ్యక్షులు కర్రి రాంగోపాల్, కార్యదర్శి వేగేసిన రామచంద్రరాజు, ఉప కార్యదర్శి నంబూరి సత్యనారాయణ, కోశాధికారి లంక ఈశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీలో శివపురానికి చెందిన మాటు మర్రి శ్రీనివాసరావు తాటియాకుల ఇల్లు ఇటీవల దగ్ధం కావడంతో గృహపకరణ వస్తువులు, బట్టలు అగ్నికి ఆహుతి కావడంతో రోడ్డున పడ్డారు. దీంతో విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావుకు బుధవారం లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ సభ్యులు వెలగ నారాయణరావు, జెవి రాజ్ కుమార్, కన్నయ్య శెట్టి పాల్గొన్నారు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న బూడి

గడపగడపకు సంక్షేమ పథకాలు

- డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి -మాడుగుల: ప్రజలందరికీ ఉపకారం చేసేందుకు సీఎం జగన్ పలు పథకాలు ప్రవేశ పెడుతున్నారని డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎం.కోటపాడు, వల్లపురం గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గడపకు అవసరమైన సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలిపారు. కోటపాడు, కె.ఎం.వల్లాపురం గ్రామలలో అయన పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సాంకేతిక కారణాల రీత్యా అగిన పథకాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు మంత్రి సూచించారు.పుట్టుకతో అనారోగ్య సమస్య తో ఉన్న బాలుడిని పరామర్శించి అర్ధిక సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ కీముడు రమణమ్మ, మాజీ ఎంపీపీ రామ ధర్మజా, మండల పార్టీ అధ్యక్షులు రాజారాం, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, గ్రామ సర్పంచ్ కరణం రాము పాల్గొన్నారు.

నేడు, రేపు గడపగడపకు మన ప్రభుత్వం

చీడికాడ: మండల కేంద్రంలో ఈనెల 25,26 తేదీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు పరవాడ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు హాజరు కానున్నారని పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ పోటీలు

ప్రజాశక్తి -మాడుగుల: ప్రతిభగల క్రీడాకారులను గుర్తించేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక జూనియర్ కళాశాల ఆట స్థలంలో ఏర్పాటు చేసిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో బూడి ముత్యాల నాయుడు పాల్గొని మాట్లాడారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రోత్సహించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. వార్డు, గ్రామస్థాయి నుండి పోటీలు నిర్వహించడంతో యువతకు, పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ కీముడు రమణమ్మ, ఎంపిడిఓ మాజీ ఎంపీపీ రామ ధర్మజా, మండల పార్టీ అధ్యక్షులు రాజారాం, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, గ్రామ సర్పంచులు యడ్ల కళావతి , కరణం రాము, శ్రీనాథ శ్రీనివాసరావు,బొమ్మిశెట్టి శ్రీను మండల గ్రామస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నక్కపల్లి:ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి బాలుర విభాగం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వివిధ జట్లను జట్లను డిప్యూటీ కలెక్టర్ మహేష్, పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త కంబాల జోగులు, వైసిపి నాయకులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు విజేతలను అభినందించారు. వాలీబాల్ విన్నర్స్ విభాగంలో కోటవురట్ల, ఖోఖో ఎస్.రాయవరం, కబడ్డీ నక్కపల్లి, క్రికెట్ పాయకరావుపేట, బ్యాడ్మింటన్ పాయకరావుపేట జట్లు ప్రథమస్థానాలను కైవసం చేసుకున్నాయి. ద్వితీయ స్థానాలను వాలీబాల్ విభాగంలో పాయకరావుపేట, ఖోఖో పాయకరావుపేట, కబడ్డీ కోటవురట్ల, క్రికెట్ నక్కపల్లి, బ్యాడ్మింటన్ కోట ఉరట్ల విభాగాలు కైవశం చేసుకున్నాయి.



నర్సీపట్నంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్

గురువారం నుండి బాలికల విభాగం ఫైనల్స్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్: నర్సీపట్నం నియోజకవర్గ స్థాయి "ఆడుదాం ఆంధ్ర" క్రీడా పోటీలను ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ బుధవారం ప్రారంభించారు. క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడలలో సచివాలయం, మండల స్థాయిలో విజేతలైన జట్టులకు జిల్లా స్థాయికి అర్హత సాధించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందని, గెలుపు ఓటములను స్పోర్టివ్‌గా తీసుకోవాలని ఆర్డీవో జయరాం క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత నెల 26న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఈ పోటీలను ప్రారంభించారని, సచివాలయం నుండి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలు నిర్వహిస్తారన్నారు. క్రీడాకారులు శక్తి వంచన లేకుండా కృషి చేసి నర్సీపట్నానికి రాష్ట్రంలో మంచి పేరు తీసుకు రావాలన్నారు. క్రీడాకారులను వెలుగులోకి తీసుకు వస్తున్న ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకా శివ, నాలుగు మండలాల ఎంపీడీవోలు, కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస నాయుడు, వైయస్సార్ నాయకులు, మహిళా నాయకులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోటీలు

భీమునిపట్నం : స్థానిక జివిఎంసి మినీ, క్రికెట్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ఆర్‌డి ఎస్ భాస్కరరెడ్డి, తహసీల్దార్ సిహెచ్ వి రమేష్, ఎంపిడిఒ డాక్టర్ వి జానకి, జెడ్‌సి బొడ్డేపల్లి రాము, 24మంది పిఇటిలు పాల్గొన్నారు. బుధవారం పురుషుల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో పద్మనాభం మండలం కోరాడ గ్రామ సచివాలయం జట్టుపై ఆనందపురం మండలం, మామిడిలోవ గ్రామ సచివాలయం జట్టు గెలిచింది. కబడ్డీలో రెండో వార్డు నమ్మివానిపేట జట్టుపై రేవళ్ళ పాలెం జట్టు గెలిచింది. వాలీబాల్‌లో రెండో జోన్ నగరంపాలెం జట్టుపై భీమిలి మండలం, మూలకుద్దు, జట్టు గెలిచింది.

సీతమ్మధార : యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం. ఆంధ్రా ఆటలపోటీలను ప్రవేశపెట్టారని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు అన్నారు. బుధవారం కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్స్‌లో ఆటలపోటీల ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌డిసి అఖిల, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, డిఇఇ భరణి, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, పి.ఉషశ్రీ, రెయ్యి వెంకట రమణ, కెవిఎస్. శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, నీలి రవి, బులుసు జగదీశ్, పేడాడ రమణికుమారి, ఆళ్ల శివ గణేష్, కృష్ణారావు మాస్టర్, అంబటి శైలేష్, వసంతల అప్పారావు, పైడి శ్రీను, బొడ్డేటి కిరణ్‌కుమార్, ప్రసన్న, సురేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి :సిఐటియు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చర్యలు ఆపి, సొంత గనులు కేటాయించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వైస్ ప్రెసిడెంట్ గొలగాని అప్పారావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 1028 రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడంతో అధిక ధరకు ముడి సరుకు కొనాల్సి వస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్ ఉత్పత్తిని తగ్గించి నష్టాల్లోకి నెట్టి కార్మికులను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. ఈ ప్రయత్నాలు మానుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేయడానికి జివిఎల్ నరసింహారావు మోడీ ప్రభుత్వానికి దూతగా చాప కింద నీరులా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు రక్షణ కోసం ఎంతటి త్యాగాలకైనా వెళతామని స్పష్టంచేశారు. దీక్షల్లో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.శ్రావణ్, కె.కుమారి, శివ, వెంకటరావు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ధరను సవరించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జిఒ 535లోని 60:40 నిష్పత్తి ద్వారా నిర్ణయించిన ధరను సవరించి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఉచితంగా లేదా నామ మాత్రపు రేటుకు కేటాయించాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్‌కు పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. విశాఖ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత నిచ్చిన తర్వాతే స్టేట్ హెడ్ క్వార్టర్‌లో పనిచేస్తున్న వారిని పరిశీలించాలని కోరారు. 2023లో ప్రెస్ అక్రిడేషన్ లేనప్పటికీ గతంలో కలిగి ఉంటే వారికి స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కరోనాతోనూ, ఆ తర్వాత మరణించిన జర్నలిస్టుల తరపున వారి కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని కోరారు. విశాఖ ఉమ్మడి జిల్లాలో స్థానికులై గతసారి విశాఖలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి సర్దుబాటులో భాగంగా 2023లో పాడేరు, అనకాపల్లి జిల్లాలలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి ఉంటే వారికీ విశాఖ జిల్లాలో స్థలాలు కేటాయించాలన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. విశాఖ జిల్లా వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు పి.సత్యనారాయణ, కె.చంద్రమోహన్, ఆర్.అబ్బాస్, బందరు శివప్రసాద్, బిఎ.నాయుడు, వి.శ్రీధర్, ఎం.శ్రీహరి, ఎస్.మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డిఒకు వినతి పత్రాన్ని అందజేశారు.

సైబర్ నేరగాళ్లు, రుణ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-విశాఖపట్టణం : సైబర్ నేరగాళ్లు, రుణ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పొరపాట్లు చేసి సైబర్ ఉచ్చులో పడొద్దని సిబిఐ విశాఖపట్టణం విభాగం ఎస్పీ మురళీ రంభ సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించే నిమిత్తం సిఐడి విశాఖపట్టణం ఆర్వో ఆధ్వర్యంలో ఏయూలోని వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన రెండు రోజుల సదస్సులో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగించే క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని, ఒటిపిలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనుకోకుండా సైబర్ వలలో పడి చాలా మంది అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రుణ యాప్‌ల ఉచ్చులో పడి ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది భోగస్ కంపెనీల పేరుతో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కొన్ని బ్యాంకుల్లో, కార్యాలయాల్లో కింది స్థాయి సిబ్బందికి అధికారిక పాస్ వర్డులు చెప్పటం వల్ల కూడా ఆర్థిక మోసాలు జరుగుతున్నాయని ఎన్నో కేసుల విచారణలో ఇలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఎస్‌బిఐ డిజిఎం పంకజ్‌కుమార్, ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ స్టీఫెన్, ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ మూర్తి నాయక్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐడి విశాఖపట్నం ఆర్వో అదనపు ఎస్పీ రవి వర్మ పాల్గొన్నారు.

అలరించిన స్వరమాలికలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్వరమాలిక సాంస్కృతిక సంస్థ ప్రతినిధి ఆంజనేయరెడ్డి ఆధ్వర్యాన బుధవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. నగరానికి చెందిన గాయనీగాయకులు ఆంజనేయరెడ్డి, సాత్విక, శైలజ, శ్రీనివాస్, లావణ్య, రేణుక, సుజాత పలు హుషారైన గీతాలను ఆలపించారు. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి మాట్లాడుతూ, విశాఖలో కళా సంస్థలు చేస్తున్న కృషి అజరామరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారావు గంగాధర్, మధు, రాము, విజయరమణి, మంజుల పాల్గొన్నారు.

బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని డాబాగార్డెన్స్‌లోని ఆర్‌బిఎం యుపి స్కూల్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హెచ్.ప్రభాకరరావు, ఉపాధ్యాయులు కె.రాంబాబు, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ జగదాంబ జోన్ కన్వీనర్ ఎల్లాజి, సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు రూపొందించిన ఈ పుస్తకం బాలల్లోకి తీసుకెళ్లి వారికి రాజ్యాంగం పట్ల అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశమన్నారు. రాజ్యాంగంపై అవగాహన పెంచేందుకు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్, భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ "ప్రతి హృదయంలో రాజ్యాంగం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

షర్మిలను కలిసిన నేతలు

ప్రజాశక్తి- నక్కపల్లి:అనకాపల్లి కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తతస్థాయి సమావేశంలో బుధవారం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలను కలిసి స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ స్థానిక విలేకరులకు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో మత్స్యకారులు, యాదవులు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వర్గాలకు చెందిన ఉన్నారని, వీరిని అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.